# ఏణ్ణాలపరక

శివల జగన్నాథరావు


''కాకినాడా! కన్నతల్లీ ఒకటి'' అని అన్నారు గానీ, అందులో ఏవిటి సామ్యం వుందో నాకిప్పటికీ తెలీదు! తల్లి అంత నిర్మలమైన అపేక్ష. ఆ వూరికుందా? అంటే అదీ ఠక్కున చెప్పవేం! కాకపోతే విశాలంగా రోడ్లుంటాయ్.


పీచే గాలేదో నిర్మొహమాటంగా వీస్తుంది. ఆడే మాటేదో మా(త్రం అంత నిజాయితీగా వెలువడదని,నా అనుభవం!

ఆ వూళ్ళో అయిదారేళ్ళున్నాం మేం! పిఠాపురం రాజావారి కళాశాల ఎదురుగా వున్న ఒక సందులో, కుడి వైపున, నాలుగో డాబా ఇల్లే మాది. పప్పు సోదెమ్మగారిల్లంటారు దాన్ని. సోదెమ్మ కట్టించి కైలాసానికి పోగా, మనవడు రాజా ఆ ఇల్లు బాబులాటిదాన్ని, కం(ట్రాక్టులు చేసి గడించి, మరో చోట కట్టించుకొని వుంటూ, ఈ డాబాని రెంటు కిస్తున్నారు.

పి.ఆర్.కాలేజీ హైస్కూల్లో నేనప్పుడు సెకండ్ ఫామ్ చదివేను! ఆ రోజులెంత బావుండేవో! అన్పిస్తుంది నాకు! కానీ! అర్ధణా, అణా, బేడ రోజులవి! కలతలూ, కష్టాలూ లేని వయసది! సినిమా కెడితే పావలా టిక్కెట్టు నేల టికెట్టు! ఆ పైది ఏణాల పరక! తర్వాతది పదిహేనణాల టికెట్టు!

మేం నలుగురం స్నేహితులం పరిగెట్టే వాళ్ళం! పావలా వుంటే పైరి బాల్చీ ముందే వచ్చినట్టూ చతికిలబడ్డం! జనం ఎక్కువుంటే! ఒక రూపాయ ఇంట్లో పుట్టడం మా కుర్రాళ్ళకి, లాటరీలో లక్ష తగిల్నంత గగనం!! అంతేతే కాబోలు! ఎప్పుడూ వెధవది! చిల్లర కలలే వొచ్చేవి మాకు! నాకయితే మరీని! మా కాలేజీలో డిగ్రీ క్లాసులదగ్గర, ఆటలాడుకునే (గవుండు ఇసుకతో వుండేది. ఆ ఇసుకలో మా ఈడు కుర్రాళ్ళం, క్లాసులయి పోయేకా, మద్దముక్కలు ఏరుకునే వాళ్ళం! ఒక రోజు నాకేవో రెండు అర్ధణాలు దొరికేయి. వెంటనే బజ్జీలు కొనిస్కున్న! మరో నాడేవో ఒక్కణీ చిల్లు కాణీ, ఒక బేడ దొరికితే, జమీందార్లా ఫీలైపోయి (క్రేన్ టాకీసుకో, మెజిస్టిక్ టాకీస్‌కో, పావలానో, ఏణ్ణాలపరకో పట్టుకుని, లాగులు లాక్కుంటూ





వారం రోజులు అయిను ఫ్రూటులు తెగకొని తిని, జలుబు తో ముక్కు మొహమూ ఏకం అయిపోయి, రెండ్రోజులు బడెగ్గొట్టేను. మా కాలేజీ ఇసుక గ్రవుండులో కాణీలు, అర్ధణాలు, అణాలు దొరికినట్టూ తీసుకున్న కొద్దీ ఇసుకలో దొరికినట్టూ కలలు!!

పావలా టిక్కెట్టు కెడితే పాటా మాటా కూడా అర్థాన్నంగా అయోమయంగా అనిపించి, ఇంటర్వెల్లో ఎవరూ చూడకుండా, వెనక సీట్లోకి జంపులు చేసి, ఆ సీట్ల సుఖం పొందీ ఆ గొప్ప ఆనక చెప్పుకునే వాళ్ళం గానీ, అది ఏన్నాళ్ళో సాగలేదు! ఓసారి దొరికిపోయేం!!

"ఛఛా!! ఏణ్ణాల పరక వుంటేనే సినిమా కెళ్ళాల" అని గట్టిగా నిశ్చయించుకొన్నాం! మా నాన్న ఏడు దమ్మిడీలు కూడా ఇవ్వరు! ఏడు జెల్లలిస్తారు కావస్తే! అమ్మ దగ్గర పైసా వుండదాయె! ఏ మావయ్యో, భాబాయో, ఏ చుట్టమో ఇస్తే, దాచు కుంటే కూడబెడ్తే సినిమా కెళ్ళడం!! లేకపోతే లేదు!


"జయసింహ" సినిమా ఒచ్చింది!

జనం విరగ బడిపోయేరు! చాలా బావుందన్నారు!

మా ఫ్రెండ్స్

చాలా మంది చూసేసి అందులో మాటలవీ చెప్పి వూరించేరు! చూడక పోతే జన్మ వృధా అన్నారు! ఎలా వెళ్ళడం? నా దగ్గరేమో కూడేస్కున్న డబ్బులు పావలానే వుందాయె! ఇంకా మూణ్ణాల పరక కావాలాయె!! ఖర్మకొద్దీ ఒక్క చుట్టము వచ్చి చావడం లేదు ఈ మధ్య! సినిమా నెల దాటేసింది! రెండో నెల కూడా వొచ్చేసింది. దానికి నెలలు నిండిపోతున్నాయే గానీ, నాకు డబ్బులు దొరకడం లేదు!

మా క్లాసులో చక్కావోడు, బండీ వోడు (ఇంటి పేర్లతోనే పిలుచుకోవడం వాళ్ళ అలవాటు) జయసింహాలో ఫైటింగులూ అవీ యాక్టను చేసి చెబుతున్నారు ఆ రోజు! చక్కావోడు బల్ల ఎక్కి నిలబడే యాక్షన్ తెగచేసేస్తుంటే, వున్నట్టుండీ కుర్రాళ్ళు చిన్న గొంతుతో "ఒరే! చాల్లోచ్చారి వొస్తుండా!" అన్నారు భయంతో. మా లెక్కల పేస్తారు ఆచారి గారు! నిరంతరం చొల్లు (చొంగ) కారుతుంటుంది, "చాల్లోచ్చారి" అని పేరు పెట్టేరు కుర్రాళ్ళు! ఆయన కింతా అంతా కోపం





కాదు! హిరణ్యకశిపుళ్ళా హింసలు పెడ్తాడు! రావణాసురుళ్ళా రాజ్యం చేస్తాడు. కంసుళ్ళా కాల్చుకు తింటాడు! ఆయన క్లాసులోకి తిన్నగా రాడు! దొంగగా వస్తాడు. క్లాసు గదికి ముందు చిన్న కంతు లతో కర్ర కటకటాలుండేవి! వాట్లోంచి మొదట చూడ్డం! ఏ వెధవ బాగా అల్లరి చేసేదో కనిబెట్టి! ఆనక వాడిని మోచేతుల మీదా, మోకాళ్ళ మీదా, పోలీసు దెబ్బలు కొట్టడం! ఆయనగారి స్పెషలిటీ!

ఆ రోజు చాల్లోచ్చారి గారి దొంగ చూపులు చక్కావోడు ఒక్క సిసరు పట్టించుకోకుండా, తెగ యాక్షను చేసేస్తుంటే, ఆయన గభాల్న వొచ్చేసి! వాణ్ణి కాలితో ఫెడీమని తన్నేరు! "ఏ సినిమా గాడిదా?" అనడిగేడాయన. దస్తరుతో ఫెడీ ఫెడీమని బాదీ 'మళ్ళీ చెయ్యిరా ఏక్టనూ?" అనరిచేడు.

ఆ దెబ్బల్చూస్తే కుర్రాళ్ళందర్లో జయసింహాలు స్పీడుగా తప్పకువెళ్ళి పోయేరనుకున్నాను. చాలా రోజులే ఎవరూఆ సినిమా వూసు ఎత్తలేదు. నాకు మాత్రం ఆ సినిమా మీద మోజు చావలేదు. కారణం మా వీధిలో రాఘవులు, సున్నారాయణా జయసింహాని తెగపొగిడెయ్యడమే! రాఘవులు ఎస్సెల్సీ పేసయ్యేడు! ఆ తర్వాత చదవడానికి బద్ధకం పడ్డాడు. అప్లికేషన్లకీ, కథలకీ కాయితాలు దస్తాల కొద్దీ వాడేవాడు! ఎన్ని కథలురాసి పంపించినా ఒక్కటీ అచ్చయ్యేవి కావు! ఎన్ని అప్లికేషన్లు పెట్టినా, ఇంటర్వ్యూల కెళ్ళిన, వుద్యోగం రాలేదు రాఘవులికి, మా ఎదురింట్లో వుండేవాళ్ళు వాళ్ళు! గ్రంధి సుబ్బారావు గారి మేడంటారు ఆ మేడని. ఎన్నెన్నో వాటాలుండేవందులో!

రాఘవులుకి తండ్రి వున్నాడు. బడి పంతు



లాయన. తల్లి పోయిందింకెవరూలేరు. వాన్నే పోషించి, వాన్నే వొండిపెడ్తే, తిని రాఘవులు వూరిమీద తిరిగి వంతసేపు తిరిగి! ఇంట్లో వుంటే కాయితాలు ఖరాబు చేసి బాధపడి పోయేవాడు!

రాఘవులు విసుగేసి 'లిఖిత మాసపత్రిక' తయారుచేసేడింక! "ఊర్వశి" అని దానికి పేరెట్టి, ఎడిటరూ, పబ్లిషరూ, రచయిత సమస్తం తనే అయ్యాడు. అందులో కథలూ, జోకులూ, వ్యాసాలు, బొమ్మలూ అన్నీ తెల్సిన వారందరి పేర్లతోనే, రాఘవులే రాసేవాడు. అయిదు నెలలేనా దానికి నిండుతాయో? లేదో అనుకున్నాను నేను! కానీ అదేం ఖర్మో!? రెండో నెల్లోనే 'ఎబార్షన్' యి పోయింది వూర్వశి!!

రాఘవులు 'జయసింహ' సినిమా అరడజను సార్లు చూశానన్నాడు! అంత నచ్చిందన్నాడు! హీరోగారి సాహసం, పట్టుదలా నచ్చేయని చెప్పాడు! ఆయన్ని ఆదర్శనంగా తీస్కొని మనం ఆచరించాలన్నాడు ఆవేశంతో!

ఏమిటి తీస్కోడం? అసలునాకు నెధవది ముణ్ణాల పరక పుట్టి చావడం లేదు గానీ!! ఆ సినిమా చూసి వస్తే గదా అసలు నేనూ?

మరో వాటాలోని సున్నారాయణ కూడా ఆపిక్చర్నే పొగిడేడు తెగ! సున్నారాయణ దొంగ రాజకీయ ఖైదీలాగా పగలింట్లో వుంటాడు. రాత్రే తిరుగుతాడదేం గుణమో?! సినిమాలు, క్లబ్బులూ వగయిరా!! అతడికేం? వుద్యోగం చేయ్యాల్సిన అవసరం లేదు! తండ్రీ, తాత, ప్లీడర్లు! ఎంత మందినో గరీబుల్ని చేసేసి, వాళ్ళమీర్లయిపోయేరు! భూములూ, తోటలూ, మిల్లులూ, హోటళ్ళు సున్నారాయణ్ణి సుఖాల్లో ముంచుతున్నాయి" పగలెందుకీయన ఇల్లు కదల్డు?" అని సందేహం మాకు! కారణం మాత్రం తెలీలేదు. అడిగేంత చనువు లేదు.

ఆ సినిమా మీద మోజు పెరిగిపోతోంది నాకు!!

నా అదృష్టం ఇంకా వారం రోజుల లెక్కలో వున్నదనీ తెల్సింది! వారం రోజులే ఇంక ఆడుతుందట జయసింహ! అంతటితో 100 రోజులయి పోయిన దగ్గర్లో మరో వూరికది బదిలీ అయిపోతుందనీ తెల్సింది!

హఠాత్తుగా మా మావయ్యొచ్చేడు!! అమ్మ అన్నయ్య! పేరు భీమేశ్వరరావు! అత్తయ్య వొచ్చింది! వాళ్ళమ్మాయొచ్చింది! దానికి పదహారేళ్ళు! దాన్నంతా "చక్రపటాకీ" అంటారు! గొప్ప చురుకు! నడకా, నడతా అన్నీ చురుకే! "ఒరే! అర్జునా! జయసింహాన్ని చూశావా?" అనడిగింది, మా చక్రపటాకీ! మనిషి లేతా! మాట ముదరా!! "ఇంకా చూళ్ళేదే!" అని విచారించేను.

"ఇంకా చూళ్ళేదా! అయ్యో! చాలా రోజులయిందిరా వొచ్చి" అంది. ఏణ్ణాల పరక్కి! మూణ్ణాల

# పాప దీపావళి

కాకరొత్తి
కాల్చింది పాప!
కన్నుల నిండార
నవ్వింది పాప!

చిచ్చుబుడ్డిని
చూసింది పాప!
చిగురాకు చేతులను
ఊపింది పాప!

భూచక్రాలను
కాల్చింది పాప!
కన్నులను చక్రంలా
త్రిప్పింది పాప!

బాంబులకు
దగ్గరగ పోనంది పాప!
అమ్మ ఒడిలో
ఒదిగింది పాప!

— కందాళై రాఘవాచార్య

పరక తక్కువయిందనీ! చక్రపటాకీకి చెప్పకోవడం నాకు అవమానం!!

మావయ్య డబ్బులిస్తే బావుణ్ణనుకున్నాను "సినిమా కెళదావా మావయ్యా" అనడిగేనా రోజు! ఏ సినిమా కని అడిగేడు. చెబితే చూసేసానన్నాడు! వాళ్ళంతా అది మొదటి వారంలోనే చూసేసేర్ట!

మా స్నేహబృందంలో పావలా నెధవాయిలంతా ఈ మధ్య ఏణ్ణాల పరక్కి ప్రమోటయిపోయేరు! జెల్లల్తిండం (దేనికి? వెనక బెంచీల మీదికి ఇంటర్వెల్లో గెంతి దొరికిపోవడాన!) పైరు బాల్చీ దగ్గర కూచోడం!

తెరమీద బొమ్మలు అడ్డదిడ్డంగా కన్పించడం! ఈ బాధలన్నీ వాళ్ళకి తప్పిపోయేయి! నా కింకా తప్పలేదా? మూణ్ణాల పరక దొరికే చావడం లేదే నిటని బాధపడ్డాను. మావయ్యని మూణ్ణాల పరక అడగొచ్చు! కానీ, ఈ మధ్య నా క్లాసు పెరిగింది! మార్కులు పెరిగేయి మునుపటి కంటే! మన హోదా పెరిగేకా! "అడుక్కోవడం" అవమాన మన్పించింది! ఆఫ్ కోర్స్!'అడగడం' అనేది దేశాలకీ మామూలయి పోయిందనుకోండి!

"అర్జునా! ఆ బొమ్మ నా కియ్యవూ?" అనడిగింది చక్రపటాకీ.

నా నోట్సులో మధ్య పేజీలో, రంగు పెన్సిళ్ళతో నేను వేసుకున్న వెంకటరమణమూర్తి బొమ్మని చక్రపటాకీ ఇవ్వమంటే, మొదట మనసొప్పలేదు.

"చాలా బావుందిరా! బాగా వేశావు సుమా!" అని మెచ్చుకుంది. పొగడ్తే పొగడ పూల దండలా నా మెళ్ళో పడి, నా చేతులు బొమ్మని తీసి ఇచ్చేసేయి చక్రపటాకీకి.

దీపావళి నాడు పుట్టిందనీ దానికి, అసలు పేరు అలివేలుతో బాటు, ముద్దు పేరు "చక్రపటాకీ" అనీ తగిలించేరు వాళ్ళమ్మ నాన్నను!

"ఎందుకు నువ్వింకా జయసింహ చూడలేదూ? మీ ఇంట్లో నిన్ను సినిమాకి పంపించరు కదూ? ఏం? మావయ్య కేకలేస్తాడు గదూ? పాపం!" అని బాధపడింది! "డబ్బుల్లేందే ఎలా వెళ్తావులే?" అంది!

నా దగ్గర ఒక బేడ వుందిరా! కావాలా! తీస్కో" అనీ ఇచ్చేసింది కూడా. అంటే నా దగ్గరున్న పావలా, ఈ బేడా కలిసి ఆరణాలయ్యేయి! ఇంకా అణా, అర్ధణా కావాలి! "నాన్న నడుగు! ఇస్తాడు! సినిమా చూసికు! బావుంది!" అంది! అడగలేక పోయేన్నేనదేవిటో! చక్రపటాకీ అడక్కుండా ఇచ్చేసింది కనుక తీస్కున్నాను.

వాళ్ళ నాన్నని అదే అడిగి ఆ మిగతా డబ్బులు నాకివ్వ కూడదా? అని మనసులో అనుకున్నాను! కానీ చక్రపటాకీ ఆ పని చెయ్యనివ్వలేదు! వాళ్ళు ఆ మర్నాడే వాళ్ళూరికెళ్ళి పోయేరు! కోర్టుల పని మీదొచ్చి వెళ్ళి పోయేడు మావయ్య!

ఇప్పుడు నాకు అణాన్నర అవసరం పడింది!

రాఘవులికి అప్లికేషనొకటి ఫలించింది! ఇంటర్వ్యూలో విజయం సాధించేడు! ఉద్యోగం వొచ్చిందనీ సంతోషంతో నన్ను హోటలికి తీసుకుపోయి స్వీట్లు తినిపించేడు!

"జయసింహ చూసేవా? చూడు చూడు!" అన్నాడు గానీ, కానీ కూడా ఇవ్వలేదు రాఘవులు! అతని కోర్కె ఫలించింది గానీ, నా కోర్కె ఫలించలేదు! స్వీట్లతో నా కడుపునిండింది గానీ, నామనసు మాత్రం తృప్తి పొందలేదు! రాఘవుల్ని నేనెందు కడుగుతానూ? అడిగితేమావయ్యనే అడుగుదును!

'రేపే జయసింహ ఆఖ్రరోజు" అనుకుంటున్నారు అంతా!! బాబాయి వచ్చేడు మా ఇంటికి!! అణా ఇచ్చేడు! నేనడక్కుండా అతనే అణా ఇచ్చేడు! నా సినిమా డబ్బులింకా అర్ధణా ఒకటే తక్కువయిందంతే! అర్ధణనే గదా అనీ వాడు హాలులోకి వొదుల్తాడా! వొదల్డే!! ఏం చేసేది? ప్చ్! అర్ధణా ఒక్క అర్ధణా తక్కువతో ఆ సినిమా కాస్తా వెళ్ళిపోయింది, నేను చూడకుండానే!!! ఇవాళ నా పెట్టెలో అడుగున అణా, బేడా కాసులు కొన్ని కనిపించితే, ఆ రోజులన్నీ గుర్తుకు వచ్చేయి నాకు!!